# బంజారా భాషా సాహిత్యాలపై జాతీయ సదస్సు



ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ : బంజారా,భాషా సాహిత్యం, సంస్కృతిపై రవీంద్రభారతిలో రెండురోజుల జాతీయ సాహిత్యసదస్సు ప్రారంభమైంది. బంజారాభాషలో సాహిత్యం రావాల్సిన అవసరం ఉందని, భాషకు సంస్కృతిక గాఢమైన బంధముంటుందని సభలో వక్తలు పేర్కొన్నారు. భాషను, ఆహారసంస్కృతీ సంప్రదాయలను పరిరక్షించుకోవాలని కోరారు. సింధు నాగరికతకు ముందే బంజారా సంస్కృతి ఉందని అన్నారు. సాహిత్యఅకాడమీ కార్యదర్శి కే.శ్రీనివాసరావు, డిప్యూటీ సెక్రటరీ సురేశ్‌బాబు, ధనసింగ్ బీ.నాయక్ రామచంద్రరమేశ్‌ఆర్య, కవి కే.శివారెడ్డి, సూర్యాధనుంజయ్, పీకే కండోబా, బి.విజయ, వి.రాజునాయక్, సూరజ్‌భాటియాలు పాల్గొన్నారు.